తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
11 జనవరి 2026
పేజీలు : 8



# ఎస్టీ తండాలకు నిధులు మంజూరు

## రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**వేములవాడ, జనవరి 10 (జనంసాక్షి):** వేములవాడ నియోజకవర్గ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలు, తండాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి గాను రూ.11 కోట్ల 30 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో ముఖ్యంగా ఇప్పటివరకు రహదారి సౌకర్యం లేని అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు రోడ్డు సదుపాయం కలగనుంది. ఇటీవల వేములవాడ నియోజకవర్గంలో పలు మండలాల పరిధిలో ఉన్న గిరిజన తండాలకు రోడ్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లను కోరారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే రూ.11.30 కోట్ల నిధులను మంజూరు చేయడం చేశారు. వివరాల్లోకి వెళితే కథలాపూర్ మండలం పరిధిలోని ఇప్పపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నుండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, భూషణ్రావు పేట గ్రామంలో కోనాపూర్ మెయిన్ రోడ్డు నుండి వాసం గుట్ట వరకు రూ.1 కోటి 20 లక్షలు, అలాగే భూషణ్రావు పేట మెయిన్ రోడ్డు కచూరాల బాట నుండి చింతకుంట రాజారాం తండా వరకు రూ.3 కోట్లు 60 లక్షలు మంజూరు చేశారు.అలాగే కోనారావుపేట మండలం పరిధిలో హనుమన్ తండా నుండి భూక్యా రెడ్డి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటికేటాయించారు. రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి నుండి దసరా నాయక్ తండా వరకు సీసీ అప్రోచ్ రోడ్డు మరియు హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ.2 కోట్లు 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇదే విధంగా గతంలో కూడా వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు



నిధులు మంజూరయ్యాయి. రుద్రంగి మండలం కేంద్రంలో కుక్కల గండి తండా బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు

మిగతా 9లో

# అభివృద్ధి చేశా!!

❍ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి. గత ప్రభుత్వం పూసాలకు తీరని అన్యాయం చేసింది. సిద్ధ కనకయ్య రుణం తీర్చుకుంటా!! ❍ ఎమ్మెల్యే విజయరమణారావు



**సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ ను కోట్లాది రూపాయలతో చేశానని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు కోరారు. శనివారం మున్సిపల్

# ఊరెళ్లే వారు ఇళ్లకు తాళాలు వేయాలి..

❍ సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించాలి..
❍ ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం..
❍ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..




**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు, ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో సూచించారు. వార్తా లోపలి పేజీలో

# చిన్నారులకు పండగ విశిష్టత తెలుపటం అద్భుతం

## ఎమ్మెల్యే సతీమణి మనాలి-ఠాకూర్



**రామగుండం, జనంసాక్షి :** ప్రీ స్కూల్ పిల్లలకు బాల్యంలోనే అంగన్వాడీ కేంద్రంలో పండగల విశిష్టత తెలపటం చాలా సంతోషమని. రామగుండం ఎమ్మెల్యే మఖాన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ అన్నారు.అంతర్గాం మండలంలోని మొర్మూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై హరిదాసు వేషాధారణ,బోగి మంటలు, బొమ్మల కొలువు, ముగ్గులు నిర్వహించటం పట్ల ఆమె అభినందించి విజేతలకు ఆమె చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేసారు కార్యక్రమంలో సర్పంచ్ మగ్గిడి స్వరూప, అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల, తదితరులు పాల్గొన్నారు.

# విధి కుక్కల విరంగం

❍జాడ లేని కుక్కల కుటుంబ నియంత్రణ చికిత్సలు ❍ పట్టించుకోని పై అధికారులు

**సదాశివనగర్,జనవరి 1(జనంసాక్షి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో విధి కుక్కల బెడద ఎక్కువ అవుతుంది విధి కుక్కలు గ్రామంలో స్కూల్ చిన్నపిల్లలను సైతం లెక్కచేయకుండా పాఠశాలలకు వెళ్ళే సమయంలో ముగించుకుని వచ్చే సమయంలో చిన్నారులపై కేకలు వేస్తూ వెంబడిస్తున్నాయి. మిట్ట మధ్యాహ్నం పంచాయతీ ఆవరణలో స్వేద



తీరుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం ఒక మహిళపై దాడి చేశాయి అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.. దీంతో పలు కాలనీలో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పలు కాలనీలో ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు తీసుకోవాలని కుక్కల దాడులు ఆపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# కథలాపూర్ మండలానికి నిధుల వరద

❍బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.7.80 కోట్లు మంజూరు ❍ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**కథలాపూర్, జనవరి 10 (జనంసాక్షి)** కథలాపూర్ మండల పరిధిలో గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. పలు అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7 కోట్ల 80 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇటీవల కథలాపూర్ మండల పరిధిలోని గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను కోరగా, సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసింది.కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నుంచి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు,భూషణ్రావుపేట గ్రామంలో కోనాపూర్ మెయిన్ రోడ్డునుంచి వాసం గుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 20 లక్షలు,భూషణ్రావుపేట మెయిన్ రోడ్డు కచూరాల బాట నుంచి చింతకుంట రాజారాం తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు చేశారు.ఈ నిధులతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కథలాపూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట




**ముత్తారం జనవరి 10(జనంసాక్షి)**విద్యుత్ అధికారులు శనివారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ముత్తారం హరిపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఏ ఈ రాజేందర్ ఆదేశాల మేరకు ఎస్ఈ సంతోష్ రెడ్డి తోపాటు విద్యుత్ అధికారులు పర్యటించారు.విద్యుత్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ బావులకు బోర్లకు కెపాసిటర్లు పెట్టడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. కెపాసిటర్ బిగించక ముందు తర్వాత రెండు ఏఎంపీఎస్ కరెంట్ తగ్గడంతోపాటు 20 వాట్స్ కరెంటు పెరిగిందన్నారు. దీని ద్వారా నీరు మోటార్ నుంచి ఎక్కువ స్పీడుతో వస్తుందన్నారు. కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ ఆదాతోపాటు నీటి లభ్యత ఎక్కువ ఉంటుందన్నారు. రైతులు కెపాసిటర్లు కొన్న తర్వాత విద్యుత్ సిబ్బందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి బిగిస్తారన్నారు.అంతే కాకుండా గ్రామంలో ఉన్న విద్యుత్ మొండి బకాయి లబ్ధిదారులు బిల్లు చెల్లించాలని.రాబోయే రోజులలో మొండి బకాయి లబ్ధిదారులపై ఉన్నతాధికారులు తీవ్రమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి,అడ్డూరి మోహన్,విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ పోచమల్లు, ఎస్ ఎల్ ఐ రాజేశం,లైన్మెన్ అమిర్, ఆన్ మ్యానుడు రమేష్, రైతులు యారపెద్ద రాజయ్య, గుర్రాల రాజయ్య,జంగపెల్లి రవి, అనుము సాయిలు,బోడ తిరుపతి రెడ్డి,అలువోజు రాజబాపు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ జాతరను శాంతియుతంగా జరుపుకోవాలి హుజురాబాద్ ఏసిపి మాధవి



**వీణవంక జనవరి 10 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో ఇదే నెల రాబోయే సమ్మక్క?సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఏర్పాట్లపై హుజురాబాద్ ఏసీపీ మాధవి,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తో కలిసి,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో వన దేవతలను తీసుకెళ్ళు మార్గాన్ని శనివారం రోజున సవివరంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలుజారీ చేశారు .ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ,భక్తుల రాకపోకలు, వాహనాల పార్కిం గ్ సౌకర్యాలు, శాంతిభద్రతలు,అత్యవసర సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షిం చారు.జాతర సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా భక్తులు పోలీసు శాఖకు సహకరించాలని,ఎవరినీ రెచ్చగొట్టే మాటలు మాట్లాడ కుండా, శాంతియుతంగా జాతరను నిర్వహించి విజయవంతం చేయాలని, లేనియెడల కావల్సుకొని ఎవరైనా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే వారికి ఉపేక్షించేది లేదని వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు.

## గృహప్రవేశానికి సిద్ధమైన ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన గ్రామ సర్పంచి పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్



**ముస్తాబాద్ జనవరి 10 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నూతనంగా నిర్మించిన ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉండడంతో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ, శ్రీనివాస్ కలిసి ఆ ఇల్లును పరిశీలించారు. విఠలపురం సువర్ణ స్వామికి మంజూరైన ఈ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తవడంతో, పనుల నాణ్యత, వసతుల స్థితిగతులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మపథకం ద్వారాలబ్ధి దారులకుమెరుగైనవసతులుకల్పించబడుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇల్లు అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండటంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలకృష్ణ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిండ్ల ఆంజనేయులు,వార్డు సభ్యుడు బండ రమేష్, రేపాక బాలనర్స్, ఎంపీ ఓ వహీద్, గ్రామ సెక్రటరీ, హౌసింగ్ శాఖ అధికారులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు ఇలాంటి పథకాల ద్వారా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు భద్రతతో కూడిన నివాసం లభిస్తున్నదని, మిగతా లబ్ధిదారుల ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

## శుభోదయ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**తంగళ్ళపల్లి జనవరి 10 (జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ముందస్తుగా ఘనంగా మకర సంక్రాంతి పండగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఉపేంద్ర చారి హాజరై వేడుకలను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,తెలంగాణలో ఘనంగా ప్రజలు జరుపుకుంటారని అన్నారు. భోగి పండుగ రోజున ప్రతి మనిషి తల స్నానం చేయాలని,చిన్న పిల్లలు భోగి పండ్లతో స్నానం చేస్తారు. ఆ కుటుంబానికి పట్టిన పీడలు తొలుగుతాయని ప్రజల నమ్మకమని అన్నారు. ప్రతి ఇంటి ముందు రంగోలిలు వేసి, భోగి పండ్లు, గొబ్బెమ్మలు పెట్టి సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. రెండు రోజులు మకర సంక్రాంతి పండుగ జరుపుకోవడం జరుగుతుంది. ఈ రోజున శివలింగానికి నెయ్యితో రుద్రాభిషేకం చేయడం మూలంగా మంచి ఫలితం లభిస్తుందని చరిత్ర చెబుతుందని



పేర్కొన్నారు. చిన్నారుల సాంప్రదాయ దుస్తులు, హరిదాసు వేషధారణ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. పాఠశాలలో నిర్వహించిన రంగోలి కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ప్రథమ,ద్వితీయ బహుమతులను ఎస్ఐ ఉపేంద్ర చారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి లతారెడ్డి, ఫ్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, పి.ఇ.టి అజయ్ కుమార్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంఫర్ట్ పాఠశాలలో ముగ్గుల పోటీలు




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీ , పతంగుల పోటీ లను శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్- సౌమ్య మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి లో సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకరరాశి లోనికి ప్రవేశించి అదేవిధంగా అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండగ సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటాం. ఈ పండగ సమయంలో రైతు పంట చేతికి వస్తుంది. సంక్రాంతి పండగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మనకు పల్లె వాతావరణం పాడిపంటలు భోగి మంటలు పిండి వంటలు, ముగ్గుల పోటీలు, కోడి పందేలు అని సందేశం ఇచ్చారు. పిల్లలు ,ఉపాధ్యాయుల చక్కని ముగ్గులు వేశారు . పిల్లలు సంప్రదాయ దుస్తులతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, పర్వీన్, వహీదా, మౌనిక,సంధ్య,జ్యోత్స్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, స్పందన, షాహనాజ్, చంద్రలేఖ, శరణ్య, మౌనిక, పిల్లలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 1,116రూ.లు, ద్వితీయ బహుమతి 516/-, తృతీయ బహుమతి 316/- లతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులగా విచ్చేసిన కల్వచర్ల సర్పంచ్ శ్రీమతి శ్రీ రేండ్ల శారద - కుమార స్వామి గార్ల చే బహుమతి ప్రధానం చేయించడం జరిగింది. పాఠశాల నుండి జిల్లా స్థాయి అబాకస్ ఉ వేదిక్ మ్యాథ్స్ లో రాణించిన మొదటి మరియు రెండవ స్థానం సాధించిన విద్యార్థులను వేదిక పై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.







## విద్యుత్ అధికారుల ప్రజా బాట

**మల్లాపూర్, జనవరి 10(జనంసాక్షి)** మండల కేంద్రం లో గ్రామ పంచాయతీకార్యాలయం ఆవరణలో క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీ.ఈ మధుసూదన్ మాట్లాడుతూ పాడైన విద్యుత్ స్తంభాలు మార్చుకోవాలని, రైతులు విద్యుత్తు స్టార్టర్ల వద్ద ఫ్యూజు లు చెడిపోతే గ్లవ్స్ ధరించి ఫ్యూజు లు మార్చుకోవాలని ముఖ్య మైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏ. డీ అమరేందర్, ఏ.ఈ వినీత్ రెడ్డి, సబ్ ఇంజనీర్ మహమ్మద్ ఆలీ, లైన్మెన్ రవితేజ, అసిస్టెంట్ లైన్మెన్ రంజిత్, అన్మాండ్ సోమేశ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,భుక్యా శేఖర్, కొంపల్లి రాకేష్, ముత్యాల గంగా రాజం, అరికుప్పల చిన్న రాజం,అల్లె చంద్రయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలం ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా తాళ్ళ విజయ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ముస్తాబాద్ జనవరి 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు శనివారం రోజున పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తాళ్ళ విజయ్ రెడ్డి ని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తాళ్ళ విజయ్ రెడ్డి మాట్లాడుతు .ఉపసర్పంచుల సమస్యలు, గ్రామాల అభివృద్ధి అం శాల్లో ఎప్పుడూ ముందుండి పోరాడుతూ పరిష్కారం చూప ుతానని హామీ ఇచ్చారు. ఉపసర్పంచుల హక్కులు, బాధ్యతలు ,గ్రామాల సమస్యలపై సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ ఫోరమ్‌కు ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులుగా మోర్రాయిపల్లే, ఉప సర్పంచ్ పల్లె ఆనంద్, మార్కంటి వినోద్ , పాక రామస్వామి ఇతర కార్యవర్గసభ్యులన ుకూడాఏక్ర గీవం గాఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపసర్పంచుల ఐక్యత మరింత బలపడేలా ఈ ఫోరమ్ పనిచేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంక్రాంతి సందర్భంగా ఉప సర్పంచ్ పుట్ట భాను ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**తంగళ్ళపల్లి జనవరి 10 (జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలం గండి లచ్చ పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువతకు క్రికెట్ పోటీలను గ్రామ ఉప సర్పంచ్ పుట్ట భాను ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మాని రామ్ లింగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ,క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గెలుపోటములు ,సహజమని యువతకు సూచించారు. ఈ క్రికెట్ టోర్నీ ప్రైజ్ మనీ పదివేల రూపాయలు ఉపసర్పంచ్ పుట్ట భాను అందజేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మాని రామ్ లింగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,సర్పంచ్ లు జంగిటి అంజయ్య,సాగర్,ఉప సర్పంచ్ లు పుట్ట భాను,సందీప్,ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు,పొన్నం లక్ష్మణ్, మునిగల రాజు,చుక్క శేఖర్,భరత్,ఎగుర్ల ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చన్న గారి శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోన్ల శ్రీశైలం,గ్రామ పెద్దమనిషి దేవుని నరసయ్య,బల్లెపు దేవయ్య,కిషన్,బిక్షపతి,రమేష్,పర్శ రాములు, జలేందేర్, బాలయ్య, రవి,సుధాకర్,దేవరాజు,చెదలదేవయ్య,చంద్రయ్య,కెప్టెన్ లు మోహన్, దేవరాజ్, నవీన్,గ్రామ యువకులు తదితరులున్నారు.

# శత జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ చేసిన గుంటి వేణు



**ముస్తాబాద్ జనవరి 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ.నిరంతరం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు.సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వాడవాడల ఉత్సవాలను జరపాలని అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా 11వ తేదీ ఉదయం 11 గంటలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి హైకోర్టు న్యాయవాది పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ మరియు అదేవిధంగా మాజీ.ప్రజాప్రతినిధులుహాజరవుతున్నారు. 11వ తేదీ ఉదయం 11 గంటలకు ముస్తాబాద్ మేజర్ పంచాయతీ ఆఫీసు నుంచి రైతు వేదిక వరకు ఊరేగింపు అనంతరం సిపిఐ జెండా ఆవిష్కరణ చేసుకొని అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు పోతుగల్ బస్టాండ్ ఆవరణలో సిపిఐ శతజయంతి ఉత్సవాల బహిరంగ సభ జరుగుతుంది 100 సంవత్సరాల సుదీర్ఘ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అనేక ఉద్యమాలను నిర్మాణం చేసింది అనేక త్యాగాలు చేసింది ఒక మారు 1952లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 68 పార్లమెంటు సీట్లు గెలుచుకొని ఈ దేశానికి మార్గదర్శకంగా కమ్యూనిస్టు పార్టీ నిలిచింది దున్నేవానికి భూమి కావాలని కొట్లాడి లక్షలాది ఎకరాలు భూములు ప్రజలకు వచ్చింది తెలంగాణలో నైజాం సర్కార్కు వ్యతిరేకంగా నిలబడి కొట్లాడి జమిందారులు దేశంకులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరల గడియలను లక్షలాది ఎకరాల భూములను ప్రజల పరం చేసింది 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయి ఇలాంటి అనేక పోరాటాలలో ముస్తాబాద్ మండలానికి చెందిన తన్నీరు గోపాల్ రావు గారి పోరాటాల చరిత్రను ప్రజలు మననం చేసుకునే విధంగా వారి త్యాగాలు శిరస్మరణీయం కావడానికి వారి స్మారకార్థం భవన నిర్మాణాన్ని చేస్తున్నాం ఈ సందర్భంగా పోతుగల్ ఆఫీసులో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు అనవేని భూదన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ప్రణయ్, సిపిఐ జిల్లా నాయకులు ఎలగందుల నరేందర్ రాయమ్ వెంకటేష్, గుణవేణి కనకయ్య, గొడుగు భద్రయ్య, షేర్ల ప్రశాంత్, జియాంగిటి కిషన్, సెల్కమ్ ఎల్లం ,తదితరులు పాల్గొన్నారు

# ప్రవాసి భారతీయ దివాస్ అవార్డును అందుకున్న జనగామ శ్రీనివాస్



**ముస్తాబాద్ జనవరి 10 (జనం సాక్షి)**ప్రవాసి భారతీయ దివాస్ అనే ఈ అవార్డును ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుంది. 2026 ప్రవాసి ముఖ్యదినం. జనవరి 9 నాడు గాంధీ విదేశాల నుండి తిరిగి వచ్చిన రోజు నా కాబట్టి అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్పేయి ఈరోజున ప్రవాసి భారతీయ దివాస్ ప్రకటించి ఎన్నారై లకు వివిధ దేశాల్లో ఉన్న సామాజిక కార్యకర్తలుగా గుర్తించి వారు చేసినటువంటి సేవలను గుర్తించి ముస్తాబాద్ మండలం జనగామ శ్రీనివాస్ ఒక సామాన్య వ్యక్తి తన సొంత గ్రామం ముస్తాబాద్ నుండి దుబాయ్ ప్రయాణం 1997 నుండి దుబాయిలో మంగలి షాప్ నిర్వహించి. షాపులో పనిచేస్తూ తెలుగువారికి ఆపద వస్తే ఆదుకు ంటూ కొనసాగాడు హైదరాబాద్, కేరళ ,మద్రాస్, ఆంధ్రప్రదేశ్, ముంబై రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పుట్ట కూడి కోసం దుబాయ్ వెళ్లడం జరిగింది. వలస వచ్చిన కార్మికులకు పని లేక చేసిన అప్పులు తీర్చలేక తిండి లేక గూడు లేక నానా ఇబ్బందులపాలై అక్కడ చనిపోవడం జరిగింది. అలాంటి వారిని గుర్తించి దుబాయ్ షేకులతో అధికారులతో మాట్లాడి దాదాపు పదివేలపైన డెడ్ బాడీలను పంపేయడం జరిగింది. దుబాయ్ లో ఉన్నటువంటి. కంపెనీ యజమానియాలతో మాట్లాడి తెలంగాణలో ఉన్నటువంటి ఎన్నారై, కార్యకర్తలతో మాట్లాడి వారితో ఆర్థిక సాయం వారికి చేయించి డెడ్ బాడీలను ఇండియాకు పంపియడం జరిగింది. కరోనా సమయంలో కూడా దుబాయ్ నుండి ఇండియాకు రావడానికి తెలంగాణ వలస కార్మికులకు చేతుల చెల్లి గవ్వలేని సమయంలో టిక్కెట్లు అందించడం జరిగింది. టెక్ మహేంద్ర ఆడిటోరియం హైటెక్ సిటీ హైదరాబాదులో ఈనెల జనవరి 9న ప్రవాసి భారతీయ దివాస్ అవార్డు ను జనగామ శ్రీనివాస్ కు అవార్డు అందించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతులమీదికై అందించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఎం వినోద్ కుమార్ ఎన్ఆర్ఐ చైర్మన్ , అడ్వైజర్ కమిటీ తెలంగాణ మెంబర్ మంద భీమ్ రెడ్డి, నాగి దేవేందర్ రెడ్డి, పాల్గొన్నారు జనగామ శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు అందించేటువంటి కమిటీ మెంబర్ కు విదేశీ అధికారులకు ఎంపీ ఎమ్మెల్యేలకు ప్రభుత్వ అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్జీ-2లో అలరించిన లేడీస్ క్లబ్ బొమ్మల కొలువు



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 10 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 పరిధిలోని సెక్టార్-3. 8వకాలనీలో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మల కొలువు నిర్వహించారు. స్థానిక ఎస్సిఓఎ క్లబ్లో నిర్వహించిన బొమ్మల కొలువుకు ఏరియా సేవా అధ్యక్షురాలు వనజావెంకటయ్య అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఇట్టి వేడుకలకు డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాలతిసూర్యనారాయణ, డైరెక్టర్ (పీఅండ్పీ) సతీమణి విజయలక్ష్మివెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సతీమణి పద్మావతి తిరుమల్రావు లు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ రకాల దేవతా బొమ్మలతో చేసిన ప్రతిమలు, సంక్రాంతి పర్వాన్ని ప్రతిబింబించేలా రంగవల్లులు, గంగిరెద్దులు డూడూ బసవన్నా, గ్రామ జీవితంలో మమేకమైన పశు పక్షదులు, చేద బావి, పూరిల్లులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు చేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేవ అధ్యక్షురాళ్లు, క్లబ్ సెక్రటరీ ప్రసాధిని, క్లబ్ కమిటీ సభ్యులు, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆర్జీ-3 జీఎం సుంకరమధుసూధన్, ఎస్ఓటు జీఎం మాలోల్ రాముడు, ఏరియా సెఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏజీఎం (ప) పీ. అరవింద్ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, డాక్టర్ మహిపాల్, సేవా సమితి కో-ఆర్డినేటర్ గొర్రె అనూష పాల్గొన్నారు.

# మంత్రి వాకటి శ్రీహరి ని కలిసిన రాజాపూర్ ఉపసర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్ట ర్స్లో నూతనంగా ఎన్నుకోబడిన రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ , వార్డ్ సభ్యులు కాల్వ రజిత ? శ్రీనివాస్ కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ శాలువతో ఘనంగా సన్మాని ంచి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు ముందుండి పని చేయాలని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎడపల్లిలో విద్యుత్ అధికారుల ప్రజా బాట




**ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం విద్యుత్ అధికా రులు ప్రజా బాటను నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ ఉపసర్పంచ్ మచ్కూరి గంగాధర్, వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులను తిరుగుతూ విద్యుత్ సమస్యలను నోట్ చేసుకున్నారు. విరిగిన స్తంభాలు, లూప్ లైన్, ఇతర విద్యుత్ సమస్యలకు సంబంధించిన అంశాలను ఎడపల్లి విద్యుత్ ఏఈ ఎడ్ల కిషోర్ రెడ్డి పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట విద్యుత్ అధికారులు పవన్, లక్ష్మణ్ ఇతర అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్కు నీటి సౌకర్యం కల్పించిన నెహ్రూనగర్ సర్పంచ్ ముస్కాన్



**ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :** ఎడప ల్లి మండలం నెహ్రూనగర్ అంగన్వాడి సెంటర్ కు శనివారం సర్పంచ్ ముస్కాన్, ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ లు నీటి సౌకర్యం కల్పించారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ వద్ద వాటర్ బోర్ మూడు సంవత్స రాల నుండి చెడిపోయి శిథిలావస్థకు చేరుకు ంది. అయితే చిన్నారుల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని అంగన్వాడి సెంటర్ కు నీటి సౌకర్యం కల్పించేందుకు బోరుని రిపేర్ చేసి అంగన్వాడి సెంటర్ కు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తల్లిదండ్రులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్కూల్ విద్యార్థినిల పొలం బాట

**మేడిపల్లి (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కు చెందిన 8,9వ తరగతి విద్యార్థినిలు మోడల్ స్కూల్ కు సమీపంలో ఉన్న రైతు గంగాధర్ పొలంలోకి వెళ్లి వరి నారు వేస్తూ నాటు వేయడం నేర్చుకోవడం జరిగింది. చిన్ననాటి నుండే చదువుతోపాటు విద్యార్థినులకు మానసిక స్థితిగతులు మెరుగుపడుటంలో,ఆటలు, వ్యవసాయం,వివిధ కళావృత్తులు, క్రమశిక్షణతో నేర్చుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా వారి ఎదుగుదలకు తోడ్పటావుతాయాని ఉపాధ్యాయులు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో సహస్ర సంకల్ప యాత్రలో భాగంగా దేవాలయ సందర్శన



**సుల్తానాబాద్,.జనవరి 10 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమనాథ ఆలయంపై 1026వ సంవత్సరంలో మహమ్మద్ గజని పలుమార్లు దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేసి ఆలయంలో ఉన్న విలువైన సంపదను దోచుకువెళ్లడం జరిగింది,అనంతరం 1951వ సంవత్సరంలో ఆలయం పునరనిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోంనాథ్ స్వభిమాన్ పర్వ్ , సహస్ర సంకల్ప యాత్ర లో భాగంగా, శనివారం, మండల కేంద్రంలోని గుడిమిట్ట పల్లి శివాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి హాజరై ఓంకార జపం నిర్వహించి,విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్,మండల ప్రధానకార్యదర్శి కొల్లూరి సంతోష్, ఉపసర్పంచ్ పొన్నం మణికాంత్, యువమోర్చ మండల అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్కా భాగ్యలక్ష్మి,శేఖర్ మాస్టర్, ఎనగందులఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా ప్రమాదకర ప్రాంతాలను గుర్తించిన పోలీస్ & రవాణా శాఖ అధికారులు**

**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ మరియు జిల్లా పోలీస్ శాఖ,(ఎన్ హెచ్) అధికారులు శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి , జంక్షన్ , మరియు విజయ వే బ్రిడ్జి వద్ద ప్రమాదకర స్థలాలను క్షేత్రంగా తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశీలన చేశారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్, (ఎం వి ఐ ,)లు నిఖిల్ రెడ్డి, మధు, పలువురు అధికారులు పాల్గొన్నారు..

# చైనా మాంజా విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం

**- హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు. సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్,హెచ్చరిక**



**సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, అతి ప్రమాదకరంగా మారినచైనా మాంజాను వ్యాపారులు విక్రయించిన,వినియోగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి, వివిధ కిరాణందుకాణాల్లో చైనా మాంజా విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, మాట్లాడుతూ, అతి ప్రమాదకరమైన చైనా మాంజా కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేసే సమయంలో చైనా మాంజా వల్ల పలువురికి తీవ్ర గాయాలు అవుతున్నాయని పేర్కొన్నారు. కొన్నిసార్లు చేతులు తెగిపోవడం, తెగిపోయిన మాంజా రోడ్లపై పడిపోవడంతో వాహన దారులు, పాదచారులకు తగిలి తీవ్ర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం కూడా జరిగినట్లు స్పష్టం చేశారు.ఇలాంటి ప్రమాదాల నివారణకు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజాను విక్రయించ వద్దని, నిబంధనలకు విరుద్ధంగా, అతిక్రమించి, చైనా విక్రయాలు జరిగితే, వ్యాపారులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చైనా మాంజాను వినియోగించకుండా సాధారణ గాలిపటాలను మాత్రమే ఎగురవేయాలని సూచించారు.ఒకరి ఆనందం మరొకరికి విషాదంగా మారకూడదని, అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. సురక్షిత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ సుబ్బారెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్**



**సుల్తానాబాద్, జనవరి 10 (జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐ చంద్రకుమార్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్న మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు పై అధికారుల దేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. వారి వెంట మునిసిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ తో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి!

- మోడీ నాయకత్వం తోనే గ్రామాలన్నీ అభివృద్ధి. కాంగ్రెస్ ఆరోపణలు అర్థరహితం. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ తో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతాయని, 100 రోజుల ఉపాధి పని దినాలను 125 రోజులు పెంచుతూ చేసిన తీర్మానం దేశ పురోగతికి నిదర్శనమని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్సార్ గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ, వికసిత్ భారత్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. వికసిత్ భారత్ తో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలు త్వరితగతిన క్షేత్రస్థాయిలో మరింత అభివృద్ధికి బాటలు వేస్తాయని తెలిపారు. ఉపాధి హామీని తొలగిస్తారన్న కాంగ్రెస్ దుష్ప్రచారంలో ఏ లాంటి నిజం లేదని, రాజకీయ ఉనికి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఉపాధి హామీ పనులు 100 రోజులు కల్పిస్తే నేటి వికసిత్,భారత్ ద్వారా ఇంకా అనేక మార్పులకు శ్రీకారం చుట్టుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా వికసిత్ భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 3000 కోట్ల నిధులు మంజూరు చేయడానికి ప్రణాళికలు రూపొందించారని తద్వారా గ్రామాలలో కనీస అవసరాలు అయినా సైడ్ డ్రైనేజీలు సిసి రోడ్లు మౌలిక వసతుల కల్పన చేసి పేద ప్రజలకు ఇట్టి చట్టాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ లను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో వికసిత్ భారత్ ద్వారా ఇంకా అనేక మార్పులకు అవకాశం కల్పించి ముఖ్యంగా మహిళలకు ఉపాధి హామీ పనులను విస్తృతపరిచి పని కల్పిస్తామన్నారు. ఇదే సమయంలో ఉపాధి హామీ పని కల్పించినప్పుడు నిరుద్యోగ భత్యం అందించేందుకు ఈ చట్టం తోడ్పడు తుందని తెలిపారు. ఆదాయాన్ని పెంచే ఉపాధి కల్పన పనులకు తోడు రిటైలింగ్ వాల్స్ కట్టలు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలతో పాటు వ్యవసాయ అవసరాలకు కూడా, విత్తులు, నాట్లు పంట కోత సమయంలో వ్యవసాయ కూలీలకు ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు సంవత్సరంలో 60 రోజుల కాలానికి పథకం సంబంధిత పనులు నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కల్పించినట్లు స్పష్టం చేశారు. గ్రామ రోజ్గార్ సహాయకులు సహచరులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఈ చట్టానికి వెన్నెముకగా ఉంటారని వారికి గౌరవ వేతనం పర్యవేక్షణ కోసం నిర్వహణ వ్యయాన్ని ఆరు శాతం నుండి 9 శాతానికి పెంచినట్లు తెలిపారు. పని ప్రదేశాలలో బయోమెట్రిక్ హాజర్ జిఐఎస్ ఆధారిత ధ్రువీకరణ మొబైల్ యాప్ప డాష్ బోర్డులు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు ఉపయోగించి వారం వారం తాజా సమాచారాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇది మోసాన్ని అరికట్టడానికి నిర్దేశించిందని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తుందని, తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కోర్టును గతంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రెసంజీవరెడ్డి డిమాండ్ చేశారు. రాఘవపూర్ లో ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం రంగాపూర్ లో గల భూముల విలువలను పెంచేందుకే ఈ తతంగం జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, సీనియర్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, యువ మోర్చా మండల అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్కా భాగ్యలక్ష్మి, కొమ్ము తిరుపతి యాదవ్, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, శేఖర్ మాస్టర్, ఎనగందుల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలి



**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మహిళా సోదరీమణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో నేడు ఆదివారం 11న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి శాంతినగర్ గీతాంజలి, సింధూర ఐటీఐ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, కన్వీనర్ బొల్లం భూమేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించ డానికి, సంప్రదాయాలను నిలబెట్టడానికి జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష ఈ పోటీలు నిర్వహి స్తున్నారని తెలిపారు. సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించే విధంగా ప్రతి మహిళా ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆకర్షణీయమైన బహుమతులు చైర్మన్ దాసరి ఉష చేతుల మీదుగా అందిస్తామని వారు ప్రకటించారు. ఈ పోటీల్లో జిల్లాలోని మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్లు సలేంద్ర కొమరయ్య, కన్న రమేష్, నర్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య, సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య, అబ్దుల్ మాలిక్, ఏ.అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్ లో ప్రి ప్రైమరీ విద్యార్థులకు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ--ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ధనుర్మాసాన్ని పురస్కరించుకుని చిన్నారులు గోదాదేవి, ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వేషధారణ, గోదాదేవి--ఆండాళ్ అమ్మల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా చిన్నారులు సంక్రాంతి పాటలకు చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే పిల్లలకు భోగిపళ్ళు పోసి, సూర్య భగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ సార్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముగిసిన ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్

- ఐదు రోజుల పాటు హోరా హోరాగా జరిగిన మ్యాచ్ లు
- ఫోటోగ్రాఫర్లు క్రీడల్లో రాణించాలి
- తెలంగాణ రాష్ట్ర ఫోటో , వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి



**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి అన్నారు. పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5 న ప్రారంభమై ఐదు రోజులపాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో ధర్మారం జట్టు పై మంథని జట్టు ఘన విజయం సాధించింది. మంథని జట్టుకు 12,000/- తో పాటు విన్నర్ ట్రోఫీ, ధర్మారం జట్టుకు 8,000/- తో పాటు రన్నర్ ట్రోఫీ లను అందించారు. విన్నర్ టీం,రన్నర్ టీం సభ్యులకు వేరు వేరుగా షీల్డ్ లు అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు క్రీడాకారులుగా రాణించాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,ఫోటో,వీడియోగ్రాఫర్ల మధ్య కమ్యూనికేషన్ పెంచుకునే విధంగా దోహదపడతాయని అన్నారు.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన దాతలకు,కమిటీ సభ్యులకు, అసోసియేషన్ ల పి ఎస్ టి లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథులను, దాతలను,అంపెర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్,కోశాధికారి అల్లం సతీష్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు,కోశాధికారి మధు,మంచిర్యాల జిల్లా ప్రధానఅబశ్రీశ్రీ కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రఘుత్తోమ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శివ, జగిత్యాల జిల్లా కోశాధికారి వంశీకృష్ణ,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,స్పాన్సర్స్ అభినయ్,రొమాంటిక్ సాయి,సుష్మా శాశంక,జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఫోటో వీడియోగ్రాఫర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాఫ్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు .వీరితోపాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరిని కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ నర్సింగ్ సూపరింటెండెంట్ జమున మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్ టి యు టిఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) : పీఆర్ టి యు 2026 నూతన సంవత్సరం క్యాలండర్ మండల విద్యాధికారి సురేందర్ కుమార్ ఆవిష్కరించారు. పీఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి బాలురుల ఉన్నత పాఠశాల ఆవరణలో క్యాలండర్లు విడుదల చేసి సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, లక్కర్సు రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓల్లే శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాసార్ల శ్రీనివాస్, యం. ఫణీందర్, ప్రాథమిక సభ్యులు లక్ష్మణ్, కనకయ్య, కల్పన, సంధ్య, కవిత, ప్రసన్న, దేబోరారాణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ఆరవ రోజు




**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో జరిగిన పెద్దపల్లి లోని గాయత్రి డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన.ఆరవ రోజు జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరంలో. పాల్గొన్న కొండ రవి యాదవ్ జాతీయ యువజన అవార్డు గ్రహీత మాట్లాడుతూ. ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా వాలంటీర్లు.యువత చెడు వైపు వెళ్లకుండా దోహద పడుతాయి అని అన్నారు స్వామి వివేకానంద అడుగూ జాడల్లో నడవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామం లో50మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం. స్వచ్ భారత్. పెన్షన్లు.ఓటర్.సర్వే అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎంఏ సమద్,అధ్యాపకుడు ఖాదర్, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.



## 13న కాలనీలో సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 10 (జనంసాక్షి) :**
ఈ నెల 13న పట్టణములోని ఉదయం 8గంటలకు 8వ కాలనీ, సెంటినరీకాలనీ, కల్వచర్ల, కమాన్‌పూర్, గుండారంలో సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఉంటుందని సత్యసాయిబాబా పట్టణ కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర, తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో వైభవంగా 5/12/2025 తేదీన ప్రారంభమైందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు 13,14,15, తేదీలలో జిల్లాలో అత్యంత వైభవోపేతంగా జరుపుకోవడానికి స్వామి వారి అనుమతి అను గ్రహం లభించిందని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి కన్వీనర్లు, సమితి కార్యవర్గ సభ్యులు, భజనమండలి కన్వీనర్లు, యాక్టివ్ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళా సభ్యులు, భక్తులు, పెద్దలు పిల్లలు అందరూ స్వామి వారి ప్రేమ ప్రవాహిని రథ యాత్రలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా నోబెల్ హైస్కూల్లో రంగోలి పోటీలు

**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి పి రంగారావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం పెద్దకలువల గ్రామంలోని నోబెల్ హైస్కూల్ లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రత థీమ్ తో రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు నిఖిల్ రెడ్డి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు..



## పలువురిని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**కథలాపూర్, జనవరి 10( జనం సాక్షి)**
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన వేముల చొక్కయ్య ఇటీవల గల్ఫ్ లో మరణించగ వారి కుటుంబ సభ్యులను,కథలాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు మామ దయ్యా నడిపి గంగారాం, భూషణరావుపేట గ్రామంలోని మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లక్ష్మి ,బొమ్మెన గ్రామానికి చెందిన బైరా మురళి,పిడుగు గంగవ్వలు మరణించగ శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు..వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడుగా విజయ్



**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :**
ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడుగా పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన పర్స విజయ్ కుమార్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీని నియమించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఎమ్మెల్యే విజయ రమణారావు, నాయకులకు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని విజయ్ కుమార్ తెలిపారు. విజయ్ కుమార్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## చిన్ననాటి మిత్రుడికి చిరు సహాయం

**శంకరపట్నం జనవరి 10 జనం సాక్షి**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవ పట్నానికి చెందిన చిట్యాల రాజమల్లు అనారోగ్యానికి గురి అవ్వగా అతని చిన్ననాటి స్నేహితులు 1993-94 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి క్లాస్మేట్లు ఆర్థిక సహాయం అందజేశారు. బ్రెయిన్ ట్యూమర్ కి గురై చికిత్స పొందిన రాజమల్లుకు మందుల ఖర్చుకు నెలకు దాదాపు రూ.4వేలు అవుతుందని తెలుసుకున్న అతని స్నేహితులు వారికి తోసినంతగా డబ్బులు జమ చేసి రూ.21.500 ఇరవై ఒక్క వెయ్యి ఐదు వందలు రూపాయలు రాజమల్లుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అతని క్లాస్మేట్ గ్రామ ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ మాట్లాడుతూ వారి పదవ తరగతి క్లాస్మేట్స్ బృందంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కష్టకాలంలో ఎవరు ఉన్నా స్నేహితులందరూ ముందుకు వచ్చి గత పది సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయం అందించిన తన మిత్రులకు రాజమల్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీకాంత్, మార్క వీరస్వామి, పావురాలు శ్రీను, ఎండి సాబీర్, కల్లేపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముత్యాల ముగ్గుల పోటీలు

**పెద్దపల్లి,జనవరి 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం అట్టహాసంగా ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా ముగ్గులు వేయడం జరిగింది. మన సంక్రాంతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విభిన్న రంగులు,పూలు, పండ్లు, నవధాన్యాలతో ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యాసంస్థల చైర్ పర్సన్ అల్లెంకి రజిని శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకి ఒక ప్రత్యేకమైన విశిష్టత ఉందని రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఇంటికి చేరే వేస్తూ, ఆవులు, గేదెలను పూజించి ఇంటిముందు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో, పూలు పండ్లతో పూజిస్తారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులు, కోడిపందాలు, పిండివంటలతో, కొత్త అల్లుళ్ల రాకతో, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకునే పండుగనీ సూచించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మన కళాశాలలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,మన ఆచార సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు గౌరవిస్తాయని సంక్రాంతి పండుగకు అమ్మాయిలు ఇంటి ముందు ముగ్గులు వేయడం ఆచారంగా అబ్బాయిలు గాలిపటాలు ఎగురవేయుట, ఎంతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో జరుపుకునే పండుగ అని తెలియజేశారు .అనంతరం రజనీ దేవి విద్యార్థులు వేసిన ముగ్గులు పరిశీలించి వారిని అభినందించి బహుమతులు ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.





## సంక్రాంతి పండుగ సంస్కృతి వైభవాన్ని తెలుపుతుంది

### ❑ పాఠశాల హెచ్ఎం సుధారాణి ❑బచపన్ పాఠశాలలో మహిళలలకు ముగ్గుల పోటీలు

**యైటింక్లయిన్ కాలని జనవరి 10 (జనంసాక్షి)**
సంక్రాంతి పండుగకు భారతదేశంలో ప్రత్యేకత ఉందని, ఈ పండుగ ద్వారా పెల్ల వాతావరణాన్ని, పల్లె వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందని పాఠశాల హెచ్ఎం సుధారాణి అన్నారు. పట్టణములోని బచపన్ పాఠశాలలో ఘనంగా శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. ముందుగా నూతన డ్రెస్సులో వచ్చిన చిన్నారులను ఆశీర్వదించి, వివిధ వృత్తుల బొమ్మలను పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఆనంతరం మహిళలలకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధారాణి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతులని, అటువంటి రైతులు ఆనందంగా సంతోషంగా జరుపుకునే పండుగనే సంక్రాంతియని చిన్నారులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయా ల్లో భాగంగా పల్లెల్లో, పట్టణాల్లో ముగ్గుల పోటీలు, హరిదాసు కీర్తనలు, కోడి పందాలు చూడముచ్చటగా ఉండేవని గుర్తు చేశారు. సంక్రాంతి వైభవనాన్ని చాటి చెప్పే విధంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో చాలా గొప్పగా వేడుకగా ఉత్సవాలను విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా కనిపించారు. ఆనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలలకు హెచ్ఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం నసీమాబేగం, కావ్య,



శృతి, సంది ప్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతశ్రీ, హారిక, అనూష, మాధవి, సంధ్య, పిఈటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్దాపూర్ లో అంగన్వాడి భవనానికి భూమి పూజ

**బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో శనివారం నూతన అంగన్వాడి భవనం భూమి పూజ చేశారు. మండల కాంగ్రెస్ నాయకులైన టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నాగేశ్వరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరేడ్డి గంగాధర్, ఉప సర్పంచ్ పోతాంకర్ రుమ్మాజీ, అంగన్వాడి సూపర్వైజర్ గోపి లక్ష్మి, అంగన్వాడి టీచర్ జయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నాగుల రాజుగౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రధాన కార్యదర్శిగా పురమల్ల వినోద్ కుమార్ జనంసాక్షి ముందే చెప్పింది..**



**ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సర్పంచుల సమావేశంలో మండలంలోని మెజార్టీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నాగుల రాజు గౌడ్ ను ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఏఆర్పి క్యాంపు సర్పంచ్ పురమల్ల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా పరిగె సాయిలు (కుర్నాపల్లి), దొడ్డి శ్రీనివాస్ (జంలం), నీరడి జ్యోతి రవికుమార్ (పోచారం), కార్యదర్శులుగా కొమ్మటి సత్యం (వడ్డాపల్లి), మంగ్య నాయక్ (దుబ్బాతండా), కోశాధికారిగా చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్ ( మంగల్ పాడ్), ప్రచార కార్యదర్శిగా నగనూరి అనురాధ రాజశేఖర్ (బాపునగర్), ముఖ్య సలహాదారుడిగా సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ (జాన్కంపేట్ ), కార్యవర్గ సభ్యులుగా నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్ (ఎమ్మెస్సీ ఫారం), గోపరి స్రవంతి సుమన్ (అంబం) లను ఎన్నుకున్నారు. ఈ కమిటీని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ కళాకారుడు సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ఈ కమిటీకి సుదర్శన్ రెడ్డి ఆమోదం తెలిపినట్టు నూతన కమిటీ ప్రకటించారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ కు సన్మానం

**గంభీరావుపేట, జనవరి 10( జనంసాక్షి):**
తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియెన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసు గంభీరావుపేట మండల ।అసోసియెషన్ అధ్యక్షులు చిత వెంకటేశం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈరవేని సంజీవ్, కోశాధికారి కోటగిరి రాజేష్. సభ్యులు పందిరి శ్రీనివాస్, సత్యనారాయణ, మారుతి, బాలకిషన్, సరేందర్, పర్శరాములు. భాస్కర్, మల్లేష్, జగదీశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ రోజు కొనసాగిన సిపిఐ ప్రచార జాత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనంసాక్షి)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. నాలుగో రోజు ప్రచార జాత. దోమకొండ బిక్నూర్ మండలం. చేరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలను నియంత్రించాలని. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఎరువుల ధరలను తగ్గించాలని. రైతులకు బీడీ కార్మికులకు పని భద్రత కల్పించాలని. స్వామినాథ కమిటీ సిఫార్సు ప్రకారం కనీస గిట్టుబాటు ధర కల్పించాలని 44 చట్టాలను నాలుగు చట్టాలుగా రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వము తీసుకువస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ కల్పన ఇవ్వాలని ప్రభుత్వ కళాశాల పాఠశాలల్లో ఉపాధ్యాయులను లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని. గ్రామాల్లో కరువు పనిని అమలు చేయాలని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెరిగిన నిత్యవసర ధరలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ తగ్గించాలని అదేవిధంగా ప్రైవేట్ పరమైన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే విమాన ఉత్తరంగా సంస్థలను కాపాడాలన్నారు. అదేవిధంగా ప్రజలకు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇండ్లు పింఛన్లు రైతు బీమా రైతు బంధు ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని వారన్నారు. అనంతరం చలో ఖమ్మం సిపిఐ పార్టీ కార్యకర్తలతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఎన్నికలు ఇచ్చిన ఆవులను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున సి పి ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. దోమకొండ మండల బిక్కనూ ర్. మండల సిపిఐ నాయకులు. మల్లేష్ ఎం ఈశ్వర్, రాజమణి, గంగవ్వ, సిద్ధ రాములు, ఎల్లయ్య,. మైపాల్, రాజయ్య, మాధవి, లక్ష్మి, హేమలత, గంగాధర్, నరసయ్య, ఈ జాత కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించుకోవాలి

✧ ప్రీమియర్ లీగ్ సీజన్ 6ను ప్రారంభించిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్.. ✧ సంక్రాంతి పండుగ వచ్చిందంటే నవాబుపేటలో క్రికెట్ పండుగే..

**చిగురుమామిడి జనవరి 10 (జనంసాక్షి):**
స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించుకోవాలని,యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఆ గ్రామ యువత నిర్వహించే ప్రీమియర్ లీగ్ సీజన్ 6క్రికెట్ టోర్నమెంట్ ను చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్,గ్రామ సర్పంచ్ గూళ్ళ రజిత రాజులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మంచి స్నేహబంధాలు ఏర్పడడంతో పాటు మానసికోల్లాసం,శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.యువత నిత్యం ఫోన్లతో కుస్తీపడుతూ ఆన్లైన్ గేమ్ లతో తమ విలువైన సమయాన్ని వృధా చేసు కుంటున్నారని చెప్పారు.సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు నవాబుపేట గ్రామంలో క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును పెద్ద పండుగలాగే జరుపు కోవడం సంతోష్ దగ్గర విషయమన్నారు. గంజాయి, మద్యం, ఆన్లైన్ గేమ్ లతోపాటు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు క్రీడా పోటీలు ఎంతో ఉపయోగ పడతాయని ఎస్ఐ వివరించారు. క్రికెట్ పోటీలకు గ్రామస్తులంతా ఐక్యతతో సహకరించి యువతను ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై యువతకు, వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం ఎస్సైని శాలువాలు కప్పి క్రీడాకారులు, అభిమానులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు బోయిని వేణుగోపాల్, ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,గొట్టె రఘుబాబు, పిల్లి తిరుపతి,బోయిని వెంకటవ్వ,మాజీసర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్,ప్రముఖ పిల్లల డాక్టర్ కొండి సప్త ఋషి,ఠాకూర్ నరేందర్ సింగ్, షాబుద్దీన్,ఆర్గనైజర్లు బత్తిని సురేష్,వర్కోలు సంతోష్, గూళ్ల సాయికృష్ణ,బోయిని సాగర్, సలహాదారులు బోయిని శ్రీనివాస్, క్రికెట్ అభిమానులు,క్రీడాకారులు, గ్రామస్తులు, యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాదపూర్వక కలిసిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 (జనం సాక్షి):**రాజంపేట్ మండలం, అన్నారం మరియు సదాశివ నగర్ మండలం, కల్వారాల్ గ్రామాలకు చెందిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్‌లను ఎమ్మెల్యే మదన్ మోహన్ శాలువాలతో సత్కరించి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ: గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు తమ విధులపై పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ఒక



జట్టుగా కలిసి పనిచేయాలని అన్నారు. గ్రామంలో రోడ్లు స్పష్టంగా కనిపించేలా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా చూసుకోవాలని అన్నారు.త్రాగునీరు ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలిపారు.గ్రామాభివృద్ధికి సంబంధించి సర్పంచ్‌కు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయితీలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని సూచించారు.నెలకు రెండు సార్లు గ్రామ పంచా యితీ పాలకవర్గం మొత్తం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమకం

**ఉత్తర్వులు జారీచేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..**

**మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం..**

**తన నియమకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అందరికి ప్రత్యేక ధన్యవాదాలు..**

**కాంగ్రెస్ పార్టీ నూతన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

# పెరిక (కాపు) సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఏకగ్రీవం

**బోధన్, జనవరి 10 ( జనంసాక్షి ) :** ఈ నెల 19వ తేదీన సోమవారం నిర్వహించే పెరిక సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావాలని సంఘం ప్రతినిధులు శనివారం బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలను కలిసి ఆహ్వానించారు. జిల్లా కేంద్రం లోని పెరిక (కాపు) భవన్ లో ఆదివారం జిల్లా పెరిక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మైదం రాజన్న, ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా గొర్ల లింగం, ఉపాధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారిగా లక్కార్సు వేణు లను జిల్లాలోని 48 గ్రామాలు పెరిక సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ సంధ్య లింగం, మాజీ జిల్లా అధ్యక్షులు కొలయ్య గారు, చందు, పీఆర్టియూ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్లేపు శంకర్, ఉట్ల శంకర్, అల్లే తిరుపతి, కనుగంటి రంజిత్, ఎన్ ఎస్ యు ఐ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్, భూమన్న, వివిధ హోదాల్లో ఉన్నా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాగా ఈనెల 19వ తేదీ సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ యెండల టవర్స్ వద్ద గల పెరిక భవన్ లో కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని వారు వివరించారు.



## బేబీ బర్త్ కిట్టును అందజేత

**మల్లాపూర్, జనవరి 10(జనంసాక్షి)** మన నేస్తం బేబీ కిట్టు పంపిణీ చేసినా మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ సాతారం గ్రామంలో ఇకనుండి పుట్టినా ప్రతి ఆడపిల్లకి 2200 రూపాయలు విలువగాల బర్త్ కిట్టును మన నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు రాజేష్ కేసీఆర్ స్ఫూర్తితో కానుకగా ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు అచ్చ చిన్నారాజం, ఎర్ర రాజాం, ఉడుగుల గంగాధర్,జంగ గోపి,బడే బాలు, పోతార్ల ప్రవీణ్, ఉడుగుల శేఖర్, ఆశాకార్యకర్తలు లత,పద్మా, రాజేశ్వరి, సంస్థ సభ్యులు రాహుల్, నిఖిల్, సతీష్, రంజిత్, శివ, రమేష్, గ్రామప్రజాలు పాల్గొన్నారు.

## పశు వైద్య ఉప కేంద్రంలో షీప్ పాక్స్ టీకాల నివారణలో గొర్రెలకు ఉచిత టీకాలు



**కథలాపూర్, జనవరి 10(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో పశు వైద్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో షీప్ ఫాక్స్ నివారణకు సంబంధించి టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మొత్తం 1300 గొర్రెలకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిరికొండ గ్రామ సర్పంచ్ ముద్దం రవి, ఉప సర్పంచ్ మల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే డా. దివ్యశ్రీ,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది రసూల్, దశరథం టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు మల్లయ్య, రాజేందర్, భూమయ్య, సంజీవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని పూర్తి సహకారం అందించారు. షీప్ ఫాక్స్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి గొర్రెలను రక్షించుకోవడానికి ఈ టీకాల కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వెటర్నరీ అధికారులు తెలిపారు.గ్రామంలోని పశు పోషకులు ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు దోహదం

## కుర్నాపల్లి మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్

**ఎడపల్లి, జనవరి 10 ( జనంసాక్షి ) :** యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు ఎంత గానో దోహదం చేస్తాయని అయితే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని యువకులను ఏకతాటిపై తీసుకొని వచ్చేందుకు కుర్నాపల్లి క్రికెట్ లీగ్ ను ప్రారంభించడం జరిగిందని కుర్నాపల్లి మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా క్రికెట్ టోర్నమెంట్ లో యువకులు పాల్గొనాలని ఆయన సూచించారు. యువకులు మత్తు పదార్థాలు, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడలపై మక్కువ పెంచుకొని అందులో రాణించినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇలాంటి టోర్నమెంటును గ్రామస్థాయితో పాటు త్వరలో మండల స్థాయిలో సైతం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు గవర్నమెంట్ కు ఆరు టీంలు రావడం జరిగిందని అందులో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి గా 12222 రూపాయలు, ద్వితీయ బహుమతికి 6667 రూపాయ లను అందించడం జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. యువకులు క్రీడా స్ఫూర్తిని పాటించి టోర్నమెంటు ను విజయవంతం చేయాలని దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం డైరెక్టర్ పరుశురాం గౌడ్, కొప్పుల సంతోష్ రెడ్డి, దినేష్ రెడి, వార్డు మెంబర్లు ఇప్ప సాయిలు, విఠల్ గౌడ్, కాశీగల్ల రాజు, మహేష్ గౌడ్, యువకులు నరేష్ గౌడ్, ముబీన్, అఫ్జల్, టి నర్సారెడ్డి, నీటవద సాయిలు, కొండా అశోక్, కె సాయిలు, సత్యం, సిరికొండ బాలయ్య, యువకులు పాల్గొన్నారు.







## బీజేపీ రాష్ట్ర అధ్యక్షునితో నాయకుల సమావేశం

**వేములవాడ, జనవరి 10 (జనంసాక్షి):**
లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గోకుల రామారావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మున్సిపల్ ఎలక్షన్ పై బిజెపి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్లో ప్రతి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరాలని బిజెపి నాయకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కన్వీనర్ రేగుల రాజ్ కుమార్, సిరిసిల్ల జిల్లా కన్వీనర్, వరద మారుతి ,సాయిరాం, అన్నల్ దాస్ వేణు, శరత్ రెడ్డి, మొగిలి రాజు, భరత్ ,సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశా!!

పరిధిలోని శాస్త్రి నగర్ పూసాల గ్రామాలలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులు పోశారు. పూతల విజయ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జరగని అభివృద్ధి పెద్దపెల్లి నియోజకవర్గం లో జరిగిందన్నారు. ఇంకా మూడు సంవత్సరాల కాలంలో పూసాల గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా చేస్తానన్నారు. పూసల గ్రామానికి చెందిన స్వర్గీయ సిద్ద కనకయ్య రుణం తీర్చుకుంటానని తన కుమారుడు సిద్ద తిరుపతిని కౌన్సిలర్గా భారీ మెజార్టీతో గెలిపించాలని, వేగోళం అబ్బయ్య గౌడ్ను కౌన్సిలర్ గా గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు. వలస నీలయ్యకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. పూసాల స్మశాన వాటికకు సీసీ రోడ్డుతో పాటు అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మీనుపాల ప్రకాశరావు సాయి రీపద్మ మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్, గాజుల రాజమల్లు,ఉట్ల వరప్రసాద్, చిలుక సతీష్,ఉప్పు గణేష్, వేగోళం అబ్బయ్య గౌడ్, వేగోళం శంకర్ గౌడ్, సిద్ద తిరుపతి, కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మేనేజర్ అలీముద్దీన్, కాంగ్రెస్ నేతలు పన్నాల రామన్న, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, అమీర్ శెట్టి తిరుపతి, అమీరిశెట్టిరాజలింగం, బిరుదు కృష్ణ, నోముల శ్రీనివాసరెడ్డి,దున్నపోతుల రాజయ్య, రఫిక్, సహీం, గాదాసు రవీందర్, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, మోబిన్, కందుకూరి ప్రకాష్ రావు, ముస్యాల రవీందర్, గరిగే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

## ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్

**వేములవాడ, జనవరి 10 (జనంసాక్షి):**
వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు.



ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి,నాగుల సత్యనారాయణ,నేరెళ్ల తిరుమల గౌడ్, విద్యాసాగర్ రావు, శ్రీనివాస్, జనార్ధన్, క్రాంతి కుమార్, సుధాకర్ రెడ్డి, పొత్తూరి అనిల్ కుమార్, దివాకర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎస్టీ తండాలకు నిధులు మంజూరు

## రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

రూ. 4 కోట్లు 57 లక్షలు, కథలాపూర్ మండలంలో కాలికోట మెయిన్ రోడ్డు నుండి పోతారం లొంక రామన్న గుడి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 కోట్లు 30 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ రోడ్ల నిర్మాణం పూర్తవడం వల్ల గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం లభించడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రాజన్న నిత్య అన్నదాన సత్రాన్ని పరిశీలించిన ఆలయ ఈవో



**వేములవాడ, జనవరి 10 (జనంసాక్షి):**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి నిత్య అన్నదాన సత్రాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఈవో శ్రీమతి రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాన సత్రానికి వచ్చే భక్తులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కూరగాయల శ్రీనివాస్తో పాటు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగ్గురు దొంగల రిమాండ్

**ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న మరాటి రాజేష్, నాగ నగేష్, బొంత శేఖర్, అదేపు రవికుమార్లను పట్టుకొని విచారించగా గంజాయే కాకుండా దొంగతనాలు చేసినట్లు రుజువు కావడంతో శనివారం సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారీ ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయం ఆవరణలో అరెస్ట్ చూపి రిమాండ్కు తరలించారు. డిఎస్పీ నాగేంద్రచారి వివరాలమేరకు వెంకటాపూర్ గ్రామానికి చెందిన మరాటి రాజేష్, నిజామాబాద్ జిల్లా ఏలూరి గ్రామానికి చెందిన నాగేష్, గొరేల్లి గ్రామానికి చెందిన శేఖర్, సిరిసిల్ల పట్టణానికి చెందిన అదేపు రవికుమార్లు గంజాయి అమ్ముతుండగా పోలీసులు పట్టుకోగా ముగ్గురు పట్టుపడగా రవికుమార్ పారిపోయినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులను విచారించగా గంజాయే కాకుండా ముఖ్యంగా దొంగతనాలు చేశామని నిందితులు ఒప్పుకోవడం జరిగిందన్నారు. గతంలో ముస్తాబాద్, తంగళ్లపల్లి, సిరిసిల్ల, వేములవాడ, మాచారెడ్డి మండలాలల్లో దొంగతనాలు చేయడం జరిగిందన్నారు. అన్ని



మండలాలల్లో నిందితులపై కేసులు ఉన్నందున ఈ దొంగలు ఎల్లారెడ్డిపేట మండలంలో దొంగతనాలు చేశారన్నారు. మండలంలోని బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాలల్లో ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు చేశారన్నారు. అదేవిధంగా ద్విచక్రవాహనాలు కూడా దొంగలించడం జరిగిందని అన్నారు. వెంకటాపూర్ గ్రామశివారులో దొంగలించిన పల్సర్ ద్విచక్రవాహనంతో గంజాయి అమ్ముతుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. పరారైన రవికుమార్ను త్వరలో పట్టుకుంటామని అరెస్ట్ అయిన ముగ్గురిని రిమాండ్కు తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్రెడ్డిలు పాల్గొన్నారు.

## బొంకూరి కైలాసంను తొలగించాం

### హెచ్ఆర్సిఐ జిల్లా అధ్యక్షులు రాజేందర్కుమార్

**రామగుండం, జనంసాక్షి :**
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న బొంకూరి కైలాసం ను సంస్థ నుండి తొలగిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ ప్రకటనలో తెలిపారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా. సంస్థకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న కారణంగా. సంస్థ వ్యవస్థాపకులు. జాతీయ చైర్మన్ డాక్టర్ చెన్నుపాటి శ్రీకాంత్. మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మాదాసు చారేంద్ర. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ అమృత వీర ల నిర్ణయం మేరకు తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ విషయాన్నీ సంస్థకు చెందిన సభ్యులందరు గమనించాలని కోరుతున్నామన్నారు

# చైనా మంజా వినియోగం నిషేధం..

## చైనా మంజా (నైలాన్/సింథటిక్ మంజా, గాజు/లోహపు పొడి పూత ఉన్న తాడు) విక్రయం, నిల్వ, రవాణా, వినియోగం పూర్తిగా అక్రమం-శిక్షర్హం. ఎస్పై చంద్రకుమార్



సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) : ఈ మంజా వల్ల ద్విచక్ర వాహనదారులకు మెడ, ముఖం వద్ద తీవ్రమైన గాయాలు, ప్రాణనష్టం, పక్షులు మరియు జంతువులకు లోతైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. పౌరులు కేవలం పత్తితో చేసిన సాంప్రదాయ దారాలను మాత్రమే ఉపయోగించాలి, రహదారులు, విద్యుత్ తీగలు, భరిదారుల సమీపంలో గాలిపటాలు ఎగరేయరాదు.చైనా మంజా అమ్మకం/కొనుగోలు/నిల్వ/రవాణా గమనించిన వారు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కి ఫిర్యాదు చేయగలరు.పిల్లల అపహరణపై అప్రమత్తత. పండుగ రోజుల్లో జనసమ్మర్దం, రద్దీ ప్రదేశాలలో పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా తల్లి దండ్రులు, సంరక్షకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.బస్ స్టాండ్లు, రైలు స్టేషన్లు, మార్కెట్లు, జాతరలు, గాలిపటాల మైదానాలు వంటి ప్రాంతాలలో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. పిల్లలకు అపరిచితుల నుంచి బహుమతులు, స్వీట్లు, గిఫ్ట్‌లు తీసుకోవద్దని, ఎవరి వెంటనైనా వెళ్లకూడదని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పెద్దలకు పోలీసులకు సమాచారం ఇవ్వాలనే అవగాహన ఇవ్వాలి.ఏదైనా పిల్లల అపహరణ అనుమానం, పిల్లలు కనిపించక పోవడం వంటి ఘటనలు వెంటనే 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. రహదారి భద్రత నియమాలు పాటించాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాలలో సీటు బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరం; ఇటువంటి చర్యలకు భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు, జైలు శిక్షలు విధించబడతాయి. అతివేగం, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్‌తో మాట్లాడుకుంటూ వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యలు; వీటిపై పోలీస్ కఠినంగా చర్యలు తీసుకుంటారు. వాహన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి ఇన్సూరెన్స్, పి యు సి, సరైనవిగా, సమయానికి నవీకరించబడినవిగా కలిగి ఉండాలి. దొంగతనం వంటి నేరాలపై హెచ్చరిక. సంక్రాంతి సందర్భంగా ఇంటి వద్ద నుంచి బంధువుల ఇళ్లకు, పర్యటనలకు వెళ్లే సమయంలో అనేక ఇళ్లు ఖాళీగా ఉండడం వల్ల చోరీ, దొంగతనాలు, దొంగలు గమనించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంటిని లాక్ చేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, బయట గేట్లు బిగించి ఉన్నాయో లేదో మరోసారి తనిఖీ చేసుకోవాలి; విలువైన నగదు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సురక్షిత స్థలాల్లో, బ్యాంకు లాకర్‌లలో ఉంచడం మంచిది.ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, వాహనాలు, అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే స్థానిక బీట్ పోలీసు/పెట్రోలు కార్లకు సమాచారం ఇవ్వాలి. వాణిజ్య స్థాపనలు, గోల్డ్ షాపులు, ఫైనాన్స్ సంస్థలు సీసీటీవీ అలారమ్ వ్యవస్థలను నిలకడగా పనిచేసేలా చూసు కోవాలి; రాత్రి సమయంలో డబ్బు ఎక్కువగా నిలువ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసు విజ్ఞప్తి.సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా, చట్టబద్ధంగా జరుపుకొనేందుకు తెలంగాణ పోలీసు ప్రజలందరితో పాటుగా నిలిచివుంటుంది. చైనా మంజా వినియోగం, రహదారి ప్రమాదాలు, పిల్లల అపహరణ, ఆస్తి నష్టాలు వంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సమస్త ప్రజలకు విజ్ఞప్తి. అత్యవసర పరిస్థితుల్లో 100, ట్రాఫిక్ సంబంధిత సమస్యలకు పోలీసు హెల్ప్‌లైన్, అలాగే అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, వాట్సాప్ నంబర్ల ద్వారా సమాచారం అందజేసి పోలీసు సేవలను వినియోగించుకోవలసిందిగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ,ఎస్సై చంద్ర కుమార్ లు కోరడమైనది.

## ఎపికే ఫైల్‌తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి




ఎల్లారెడ్డిపేట, జనవరి 10, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలో రెండు రోజుల క్రితం వాట్సాప్ గ్రూప్‌లలో సైబర్ నేరగాళ్లు ఏపికే ఫైల్ ద్వారా లింక్ పంపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారని ప్రజలు ఏపికే ఫైల్‌ను ఓపెన్ చెయ్యవద్దని జిల్లా పోలీసులందరు సైబర్ నేరాలపై ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్న కూడా ప్రజల్లో మార్పు రావడం లేదని ఇప్పటికైన జాగ్రత్తలు వహించాలని అదేవిధంగా సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని సెలవులలో యువత, విద్యార్థులు పతంగులు ఎగరవేసేటప్పుడు చైన మంజా వాడకుడదన్నారు. చైన మంజాలు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మంజాలు అమ్మేవారిపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచడం జరిగిందని అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎల్లారెడ్డిపేట సిఐ కార్యాలయంలో డిఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఏపికే ఫైల్ పంపిస్తే అవి ఫిషింగ్ సైట్‌కు వెళ్లి ఏని డెస్క్‌కు పోతుందన్నారు. అట్టి ఫైల్‌ను ఓపేన్ చేస్తే ఏని డెస్క్‌కు వెళ్లిపోతుందని దాంతో మీ బ్యాంక్‌లో ఉన్న డబ్బులు పోతాయన్నారు. బ్యాంకుల పేరిట ఏపికే ఫైల్ పంపడం జరుగుతుందని బ్యాంక్ వారు ఆధార్ అప్‌డేట్ కేవైసి కోసం నేరుగా పంపడం జరుగదని కేవైసి కోసం ఖాతాదారులు నేరుగా బ్యాంకుకు వెళ్లాలని ఫోన్‌లో అప్‌డేట్ చేయవద్దన్నారు. ఈ మధ్యలో ఎల్లారెడ్డిపేటలో ఆర్‌టివో ఏపికే ఫైల్ కూడా రావడం జరిగిందని ఏ పేరిట కూడా ఏపికే ఫైల్ వస్తే ఓపెన్ చెయ్యవద్దని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఊరెళ్లే వారు ఇళ్లకు

# తాళాలు వేయాలి..



ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియ జేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు. ఎవరైనా అనుమానా స్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాలనివారణసాధ్యమవుతుందని,ప్రతి పౌరుడు భద్రత విషయం లో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామ్ నగర్‌లో సోమవారం ముగ్గుల పోటీలు

- ముగ్గులు ఉచితంగా అందించి బహుమతులు అందజేస్తాం
- మెంగని రాధ చంద్రశేఖర్ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు



సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్ నగర్ వీధిలో గణపతి నవరాత్రులు నిర్వహించే స్థలంలో ఈనెల 12 సోమవారం ఉదయం 10 గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,మెంగని రాధ చంద్రశేఖర్ తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఈ వీధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ,మన పండుగలను సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని మా వంతుగా మేము కృషి చేస్తున్నట్లు తెలిపారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు,ముగ్గులు ఉచితంగా అందించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేస్తామని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇస్తామన్నారు. ఇట్టి అవకాశాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీవాణి కళాశాలలో సంక్రాంతి సంబరాలు



సుల్తానాబాద్,జనవరి 10(జనంసాక్షి) : శనివారం సుల్తానాబాద్ లోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ చేతుల మీదుగా భోగిమంటల తో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. భోగిమంటల చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడపడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ గారు మాట్లాడుతూ ఈ పండుగ సందర్భంగా మనం రైతులను గౌరవించుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రతి సంవత్సరం మా కళాశాలలో విద్యార్థులకు సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ తల్లిదండ్రులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి భోగి శుభాకాంక్షలు తెలిపారు.ఆకర్షణీయమైన ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ,కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విజ్ఞాన ఖని ఉస్మానియా యూనివర్సిటీ..రాష్ట్రపతి నిలయం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఈ సంవత్సరం జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ఉద్యాన ఉత్సవం-2026 (ద్వితీయ ఎడిషన్)లో క్షేత్ర పర్యటనలో భాగంగా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రాష్ట్రపతి నిలయంలో రకరకాల మొక్కల నుండి వివిధ ఆర్గానిక్ పదార్థాల స్టాల్స్‌ను సందర్శించారు.ఇక్కడ ప్రదర్శించిన వివిధ రకాల మొక్కలను, పట్టు పురుగుల కోకూన్స్ నుండి వివిధ రకాల వస్తువులను తిలకించారు.ఇక్కడ విద్యార్థులు విజ్ఞాన వినోదంలో అపారమైన అనుభూతిని పొందారు.రాష్ట్రపతి నిలయం సందర్శన ద్వారా జాతీయ వారసత్వం, రాజ్యాంగ విలువలు,చారిత్రక ప్రాధాన్యతపై అవగాహన కలిపించారు.అక్కడ నుండి ఉస్మానియా యూనివర్సిటీ లోని విభాగాలను-(ఫిజిక్స్, బొటనీ,జోవాలజి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, తెలుగు,కామర్స్ మేనేజ్మెంట్) కూడా సందర్శించారు.జంతు శాస్త్ర విభాగలో పక్షుల జంతువుల శిలజాలను,ఎముకలను, వివిధ రకాల సర్పాలను, మానవుని పుర్రె మరియు ఎముకలను మ్యూజియంలో సందర్శించి విశేషమైన అనుభూతికి లోనయ్యారు.వృక్షశాస్త్ర విభాగాన్ని సందర్శించి హెర్బేరియం తయారీ విధానాన్ని తెలుసుకోవడం మరియు మొక్కల నుండి ఔషదాలను నిష్కర్షించే విధానం గురించి తెలుసుకున్నారు. అక్కడ నుండి భౌతిక శాస్త్ర విభాగాన్ని సందర్శించారు.ఇక్కడ విద్యార్థులు ఆధునిక ప్రయోగశాల పరికరాలు, పరిశోధనా సౌకర్యాలపై అవగాహన, తరగతి బోధనతో పాటు భౌతిక శాస్త్ర సిద్ధాంతాల ప్రాయోగిక వినియోగంపై పీజీ విద్య, పరిశోధన అవకాశాలు, వృత్తి మార్గాలను గుర్తుంచి యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసులు, షరీఫ్ఫుద్దీన్ తెలియజేసారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందుతుందని జి.శారద, డాక్టర్ పి.సవిత, డాక్టర్ డి.కిరణ్మయి, డాక్టర్ ఏ.సురేష్, పి.ఉషారాణి, డాక్టర్ జి.రామక్రిష్ణ, డాక్టర్ కే.కిరణ్‌కుమార్, డాక్టర్ కే.సతీష్ తెలిపారు.




వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ జి.సుబ్బారావు,ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ బి.తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.నరేష్, లైబ్రేరియన్ డాక్టర్ పి.శంకరయ్య, హిస్టరీ అధ్యాపకురాలు పి.శ్రీదేవి, కామర్స్ ఫ్యాకల్టీ ఆంజనేయులు, డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ బి.రవీందర్, తెలుగు అధ్యాపకులు ఎస్.సమత, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్స్ డాక్టర్ వి.నరేష్, డాక్టర్ ఏ.స్రవంతి, కెమిస్ట్రీ లెక్చరర్ జి.ప్రత్యూష అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే మక్కాన్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 'కన్నూరి'..

**రామగుండం, జనంసాక్షి :**
నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన అనంతరం కన్నూరి సతీష్ పలువురు కీలక కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం



అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో నేడు ట్రాఫిక్ డైవర్షన్..

## - రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ(ఎగ్జిబిషన్ గ్రౌండ్)లో ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా మంత్రులు రానుండగా ఆదివారం ట్రాఫిక్ డైవర్షన్ చేసినట్టుగా రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ మేరకు ట్రాఫిక్ డైవర్షన్ చేసినట్టుగా పేర్కొన్నారు.దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.గోదావరిఖని బస్‌స్టాండ్‌కు వెళ్లేవారు గాంధీచౌక్ నుండి న్యూఅశోక్ టాకీస్ మీదుగా జియం ఆఫీస్ ముందు నుండి ఆర్‌టీసీ బస్ స్టేషన్ వెళ్ళాలన్నారు.ఆర్‌టీసీ బస్ స్టేషన్ నుండి గాంధీచౌక్ వచ్చేవారు కూడా జీఎం ఆఫీస్ మీదుగానే వెళ్లాలని సూచించారు. మార్కండేయకాలనీ నుంచి గాంధీచౌక్ వెళ్లేవారు కూడా మున్సిపల్ ఆఫీస్ మీదుగా




ఆర్‌టీసీ బస్ స్టేషన్ నుండి గాంధీచౌక్ వెళ్లాలని సూచించారు.లేదా అశోక్‌నగర్ నుండి రీగల్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వెళ్లాలని అన్నారు.



## సేల్స్ కౌంటర్ షాపులు ప్రారంభించిన..

### - డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.మాలతీ-సూర్యనారాయణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ అధ్యక్షతన శనివారం సీఎస్‌పీ కాలనీ కూరగాయల సంత వద్ద ఏర్పాటు చేసిన సింగరేణి సేవా భవన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి సింగరేణి సేవ అధ్యక్షురాలు ఎల్.మాలతీ-సూర్యనారాయణ, డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా కే.విజయ-వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ ఎం.పద్మ తిరుమలరావు హాజరయ్యారు.నూతనంగా నిర్మించిన సేల్స్ కౌంటర్ షాపులను..సేవా భవన్ శిలాఫలకం ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.అతిథులకు స్వాగతం పలికి..ప్రత్యేకమైన పూజా కార్యక్రమాన్ని కొబ్బరికాయలు కొట్టి సేవా భవన్ శిలాఫలకం ఆవిష్కరించి సేల్స్ కౌంటర్ షాపుల రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సింగరేణి సేవ అధ్యక్షురాలు ఎల్.మాలతీ-సూర్యనారాయణ డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాట్లాడుతూ సేవ సమితి ద్వారా అందరికి మంచి అవకాశాలు దొరకాలని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తెలిపారు. అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ మాట్లాడతూ సింగరేణి సేవా భవన్ విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని దానిని సింగరేణి హైస్కూల్‌కు ఇవ్వడం జరిగిందన్నారు.గతంలో ఉన్నదానికి కంటే మరింతగా ఉన్నంతగా ఎ.12 క్వార్టర్‌ను మరమత్తులు చేసి ఇక్కడి సియస్‌పి కాలని వద్ద సింగరేణి సేవా భవన్ ను సామాజిక భాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతులు,మహిళలకు జీవనోపాధి కల్పించుటకు మహిళల సాధికారిత, ఆర్థిక స్వావలంబన దిశగా వారికి ఉపాధి కల్పించటానికి వివిధ వృత్తి శిక్షణ తరగతులను ఇక్కడ నిర్వహించుటం ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యస్‌ఓ టు జియం కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సేవ కో-ఆర్డినేటింగ్ అధికారి హన్మంతరావు,సీనియర్ పివో శ్రావణ్‌కుమార్, నీరజ-కిరణ్‌రాజ్‌కుమార్, సియంవో కార్పొరేట్, ఆర్‌జీ-1 సేవా సెక్రటరీ బీనాసింగ్, ఆర్జీ.1 లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి రజిత, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ హెచ్.రమేష్, సేవ కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో విశ్వ హిందీ దివస్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఎన్టీపీసీలో విశ్వ హిందీ దివాస్ వర్క్‌షాప్ శనివారం నిర్వహించారు.విశ్వ హిందీ దివాస్ సందర్భంగా రామగుండంలో హిందీ వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు.ఈ వర్క్‌షాప్ రెండు సెషన్‌లుగా నిర్వహించారు.హోం వ్యవహారాల మంత్రిత్వశాఖలోని అధికారిక భాషా విభాగం కన్సల్టెంట్ కేవల్ కృష్ణన్ దీనికి నాయకత్వం వహించారు.ఆయన నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసీ)లో శాస్త్రవేత్తగా కూడా పనిచేశారు.హిందీ ప్రభావవంతమైన ఉపయోగం..మీడియాలో దాని పాత్రపై దృష్టి సారించి స్థానిక జర్నలిస్టుల కోసం మొదటి సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దార్ హాజరయ్యారు. రెండవ సెషన్‌లో ఈడీ (ఆర్‌అండ్‌టీ) చందన్‌కుమార్ సమంత సమక్షంలో ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగుల కోసం వర్క్‌షాప్ నిర్వహించారు.అధికారిక సాంకేతిక పనుల్లో హిందీ ఆచరణాత్మక ఉపయోగాన్ని ఈ సెషన్ నొక్కి చెప్పింది.ఎన్టీపీసీ రామగుండంలో అధికారిక భాష హిందీ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ వర్క్‌షాపు ప్రశంసనీయమైన చొరవగా నిరూపించిందని చందన్‌కుమార్ సమంత తెలిపారు.



# రామగుండంలో అభివృద్ధి కాదు..అన్ని కూల్చివేతలే

◆ దౌర్జన్య పాలన పోవాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి..

◆ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 'కర్రు కాల్చి..వాత పెట్టాలి'..

◆ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి...



**గోదావరిఖని, జనంసాక్షి :**
గత రెండేళ్ల కాలంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని.. స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన కొనసాగిస్తూ..కూల్చివేతల పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆరోపించారు.శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి మాట్లాడారు.గత రెండేళ్లలో అక్రమంగా కూల్చివేతలు దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై విమర్శలు చేశారు.ఇక్కడ మాస్టర్ ప్లాన్ ఉండదు..ప్రజాభిప్రాయ సేకరణ అసలే ఉండదు.అర్ధరాత్రి బుల్డోజర్లు ఇండ్లపైకి వచ్చి అక్రమంగా కూల్చివేతలు మాత్రం చేస్తారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం..దేశంలో ఎక్కడ లేని విధంగా 46 మైసమ్మ గుడులు కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తే సొంత నిధులు 20 కోట్ల రూపాయలతో హనుమాన్ గుడి కట్టిస్తున్నామని ప్రగల్భాలు వల్లిస్తారు. తన వ్యక్తులతో ప్రశ్నించిన వారిపై దూషిస్తారు. ఇదేనా ప్రజా పాలన అంటూ హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారు చెప్పిందే తడవుగా కూల్చివేతలు చేస్తున్నారని ప్రజలకు వివరణ ఇచ్చేందుకు సంబంధిత అధికారులకు మొఖం లేదన్నారు.గత రెండేళ్లుగా కూల్చివేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఉసురు పోసుకుంటుంది..**

ఎన్నికలలో సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు అమలుపరచడం లేదని సొంతింటి కల నెరవేరుస్తానని ఇంతవరకు పట్టించుకోవడంలేదని మారుపేర్ల సమస్యలు పరిష్కరించక పోవడం, కారుణ్య నియామకపు డిపెండెంట్ మెడికల్ బోర్డు నిర్వహణ విషయాలపై ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం కార్మికుల ఉసురు తాకుతుందని పేర్కొన్నారు.

**ఎన్‌టిపిసి బూడిద దందాపై..**

ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ బూడిద దందాతో వందలకోట్ల దనార్ధన తీరు, స్థానిక ప్రజల ఉపాధిని కొల్లగొడుతున్న వ్యవహారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఎమ్మెల్యే అరాచకాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళనలతో ఎండగడతామని స్పష్టం చేశారు.2023లో రామగుండంలో ఐటీ టవర్కు 25 కోట్ల రూపాయలు నిధులు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేశారని,ఆ నిధులు ఎక్కడికి పోయాయో ఎమ్మెల్యే తెలుపాలని అన్నారు.గత రెండేళ్లలో రామగుండంలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదని, అభివృద్ధి చేస్తున్నా మని, కూల్చివేతలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మీనగర్‌లో ఒక్కో వ్యాపారికి కనీసం ఐదు లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఇదేనా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు.15వేల కోట్ల రూపాయలతో పవర్ ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రగల్భాలు చెబుతున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు తెలుపాలని కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు వివరించాలని అలా కాకుండా వేలకోట్ల రూపాయలు అంటూ ప్రచారంతో పబ్బం గడుపుకోవడం ఆక్షేపనీయమని అన్నారు.ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుకుందని రోజు సగటున ఐదు నుంచి పదిమంది గుండెపోటు, ఊపిరితిత్తులు,క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారని ప్రజలను రక్షించుకునేందుకు కాలుష్య నివారణకు చేస్తున్న చర్యలు ఎమ్మెల్యే వివరించాలని పేర్కొన్నారు.

**పోలీసులు ఎమ్మెల్యే సతీమణికి రాచమర్యాదలు..**

పోలీసులు అంతర్గాం..పాలకుర్తి మండలాల గ్రామాల్లో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి ఏ అధికారిక హోదాలో ఉంది అని పోలీసులు ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్నారని హరీష్‌రెడ్డి ప్రశ్నించారు.రామగుండంలో రెండేళ్ల కాంగ్రెస్ కూల్చివేతల దౌర్జన్య పాలనను నిరసిస్తూ.. ఎమ్మెల్యే ఆగడాలను అంతమొందించేందుకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మేయర్ సీటు కైవసం చేసుకోవాలని ప్రజలు ధైర్యంగా ఎన్నికల్లో పాల్గొనాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమాభాను,మాజీ కార్పొరేటర్లు అయిత శివ,అడ్డాల గట్టయ్య, రవినాయక్,బొబ్బిలి సతీష్,బక్కి కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహిద్‌పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మాజీ ఎంపిటీసి శ్రీనివాస్, మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పర్స స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, అల్లి గణేష్, శ్రీహరి,బోట్ల పోషం,రవి శంకర్,రొడ్డ సంపత్, మోబిన్,రహమాన్,అజార్, గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, కొండ సురేష్,గోలి ప్రకాష్,కదర్ల శ్రీధర్, పోయిల రవి, అనిల్, అంజయ్య, షరీఫ్, యాదగిరి, చందపాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల సభ నేపథ్యంలో గోదావరిఖనిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు..





**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు ఐటీ శాఖ మంత్రివర్యులు, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో ఆదివారం బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీరాజ్యలక్ష్మి గార్డెన్స్ మార్కండేయకాలనీలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సభా ప్రాంగణంలో వేదిక,పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ–ఎగ్జిట్ మార్గాలు, విఐపి, పబ్లిక్ వాహనాల పార్కింగ్,హెలిప్యాడ్,సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్,రామగుండం సిఐ ప్రవీణ్‌కుమార్,గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, లింగమూర్తి, మంథని సీఐ బి.రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.